# జెన్ జీరో ఇంక్



## - నిర్మలాదిత్య

### *నాంది*

*(లక్ష్మి సైబర్ సెక్యూరిటీ రంగంలో పనిచేస్తూ, ప్రపంచంలోని ఆర్థిక నేరాలు, అవి చేస్తున్న ప్రముఖ రాజకీయ నాయకుల, వ్యాపార వేత్తల పేర్లు 'పనామా పేపర్స్' ద్వారా బయట పెట్టింది ("క్షీర సాగర మథనం" కౌముది జనవరి 2023 నుంచి జనవరి 2024 వరకు వచ్చిన సీరియల్ నవల).*

అటు తరువాత -

లక్ష్మి తండ్రి విశ్వం అనుకున్నట్లే, ఈ నేరాలు చేసిన వ్యక్తుల పేర్లు తెలిసిన తరువాత కూడా, ఎక్కడో ఒక ఐస్ లాండ్ ప్రధాని శిక్షించ బడడం తప్పితే, మిగిలిన వారందరూ బాగానే ఉన్నారు.

భారత దేశంలో ఉన్న పారిశ్రామిక వేత్త పి.ఎల్. (పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు) ప్రభుత్వం సహాయం తో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పి ప్రంపంచంలోని, బిల్ గేట్స్, ఎలన్ మస్క్ ల బిలియనీర్ల లిస్ట్ లో చేరి పోయాడు.

పి.ఎల్. కొడుకు అరసు(పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు)తండ్రి అడుగుజాడల లో నడుస్తూనే ఉన్నాడు.

సిద్దార్థ్(పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు) పి.ఎల్ ఆర్థిక పెట్టు బడితో, తన కల్ట్ సినీ ఫ్యాన్స్ అండదండలతో భారత ప్రధాని పదవికి అతి చెరువులో ఉన్నాడు.

వినోద్ ప్రభుత్వ రంగంలో పని చేస్తూ, పి.ఎల్. లాంటి నేరస్తులను కేరీర్ మొత్తం పట్టుకోవాలని ప్రయత్నించి, విఫలమై రిటైర్ అయ్యి పోయాడు.

పి. ఎల్. స్నేహితుడు పీర్ క్యాన్సర్ తో చనిపోయాడు.

పీర్ కొడుకు డాక్టర్ సలీం తండ్రి క్యాన్సర్ కు కారణం పి.ఎల్ కంపెనీలు చేసిన కాలుష్యం అని తెలిసినా, పి. ఎల్. కట్టిన కొత్త పెద్ద హాస్పిటల్ కు డైరెక్టర్ కావడంతో, హామ్లెట్ మనస్తత్వం తో పని చేస్తూనే ఉన్నాడు.

పీర్ కూతురు ఆయెషా, అరసు తో కలసి చదువుతున్నప్పుడు ప్రేమలో పడి, మనస్పర్థల వల్ల బ్రేక్ అప్ అయ్యి, ఆ అనుభవం నుండి కోలుకొని లక్ష్మి కంపెనీకి పని చేస్తున్నది. అరసు ఎప్పుడో ఒక సారి మనసు మార్చుకొని తిరిగి అమెరికాకి తన దగ్గర వస్తాడని ఆశ. అది ఒక గొంతెమ్మ కోరిక అని తనకి తెలుసు.

లక్ష్మి మియామీ నుండి తన కంపెనీ టాంప బే లోని వెస్లీ ఛాపెల్ అనే సబర్బ్ కు మారింది. ఫ్లోరిడా రాష్ట్రంలో పూర్తిగా దక్షిణంలో ఉన్న మియామీ కంటే రాష్ట్రం మధ్యలో ఉన్న టంపా బే తన బిజినెస్ కు మంచిదని పించింది. తూర్పున ఓర్లాండో ఒక గంట ప్రయాణం, ఉత్తరం గెయిన్స్ విల్, రాష్ట్ర రాజధాని టాళ్ళహస్సీ, జాక్సన్ విల్, దక్షిణాన నేపుల్స్, మియామీ అన్నీ కారులో కొన్ని గంటల ప్రయాణాలే. పొద్దున్న పోయి పని చూసుకొని సాయంత్రానికి వచ్చేయ వచ్చు.

అలానే తండ్రి నివసిస్తున్న టార్పాన్ స్ప్రింగ్స్, బీచ్ టౌన్ లు క్లియర్ వాటర్, సెయింట్ పీటర్స్ బర్గ్, సరసోట అన్నీ లక్ష్మి ఉంటున్న వెస్లీ ఛాపెల్ కు ఒక గంట లోపు దూరంలోనే ఉన్నాయి. ఇవన్నీ టాంప బే సబర్బ్ లు.

లక్ష్మి తను టాంప బే మారడంతో కొత్త కంపెనీ జెన్ జీరో ఇంక్ పెట్టింది. ఆయెషా, లక్ష్మి లకు కొత్త పనులు, ప్రాజెక్టులు వస్తూనే ఉన్నాయి. చేసిన ప్రతీ పని గొప్పగా చేయడం వల్ల కంపెనీకి పేరు రావడంతో బాటు మరింత ఛాలెంజింగ్ పనులు వస్తున్నాయి.

జెన్ జీరో ఇంక్ పనిచేసే ప్రాజెక్ట్ లు సామాన్యులకు అంతుబట్టని రహస్య ప్రపంచంలోనే … )

*లక్ష్మి సైబర్ సెక్యూరిటీ రంగంలో పనిచేస్తూ, ప్రపంచంలోని ఆర్థిక నేరాలు, అవి చేస్తున్న ప్రముఖ రాజకీయ నాయకుల, వ్యాపార వేత్తల పేర్లు 'పనామా పేపర్స్' ద్వారా బయట పెట్టింది ("క్షీర సాగర మథనం" కౌముది జనవరి 2023 నుంచి జనవరి 2024 వరకు వచ్చిన సీరియల్ నవల).*

అటు తరువాత -

లక్ష్మి తండ్రి విశ్వం అనుకున్నట్లే, ఈ నేరాలు చేసిన వ్యక్తుల పేర్లు తెలిసిన తరువాత కూడా, ఎక్కడో ఒక ఐస్ లాండ్ ప్రధాని శిక్షించ బడడం తప్పితే, మిగిలిన వారందరూ బాగానే ఉన్నారు.

భారత దేశంలో ఉన్న పారిశ్రామిక వేత్త పి.ఎల్. (పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు) ప్రభుత్వం సహాయం తో మరిన్ని పరిశ్రమలు నెలకొల్పి ప్రపంచంలోని, బిల్ గేట్స్, ఎలన్ మస్క్ ల బిలియనీర్ల లిస్ట్ లో చేరి పోయాడు.

పి.ఎల్. కొడుకు అరసు(పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు)తండ్రి అడుగుజాడల లో నడుస్తూనే ఉన్నాడు.

సిద్దార్థ్(పనామా పేపర్లలో పేర్కొన బడిన నేరస్థుడు) పి.ఎల్ ఆర్థిక పెట్టు బడితో, తన కల్ట్ సినీ ఫ్యాన్స్ అండదండలతో భారత ప్రధాని పదవికి అతి చెరువులో ఉన్నాడు.

వినోద్ ప్రభుత్వ రంగంలో పని చేస్తూ, పి.ఎల్. లాంటి నేరస్తులను కేరీర్ మొత్తం పట్టుకోవాలని ప్రయత్నించి, విఫలమై రిటైర్ అయ్యి పోయాడు.

పి. ఎల్. స్నేహితుడు పీర్ క్యాన్సర్ తో చనిపోయాడు.

పీర్ కొడుకు డాక్టర్ సలీం తండ్రి క్యాన్సర్ కు కారణం పి.ఎల్ కంపెనీలు చేసిన కాలుష్యం అని తెలిసినా, పి. ఎల్. కట్టిన కొత్త పెద్ద హాస్పిటల్ కు డైరెక్టర్ కావడంతో, హామ్లెట్ మనస్తత్వం తో పని చేస్తూనే ఉన్నాడు.

పీర్ కూతురు ఆయషా, అరసు తో కలసి చదువుతున్నప్పుడు ప్రేమలో పడి, మనస్పర్థల వల్ల బ్రేక్ అప్ అయ్యి, ఆ అనుభవం నుండి కోలుకొని లక్షి కంపెనీకి పని చేస్తున్నది. అరసు ఎప్పుడో ఒక సారి మనసు మార్చుకొని తిరిగి అమెరికాకి తన దగ్గర వస్తాడని ఆశ. అది ఒక గొంతెమ్మ కోరిక అని తనకి తెలుసు.

లక్షి మియామీ నుండి తన కంపెనీ టాంప బే లోని వెస్లీ ఛాపెల్ అనే సబర్బ్ కు మారింది. ఫ్లోరిడా రాష్ట్రంలో పూర్తిగా దక్షిణంలో ఉన్న మియామీ కంటే రాష్ట్రం మధ్యలో ఉన్న టంపా బే తన బిజినెస్ కు మంచిదని పించింది. తూర్పున ఓర్లాండో ఒక గంట ప్రయాణం, ఉత్తరం గెయిన్స్ విల్, రాష్ట్ర రాజధాని టాళ్ళహస్సీ, జాక్సన్ విల్, దక్షిణాన నేపుల్స్, మియామీ అన్నీ కారులో కొన్ని గంటల ప్రయాణాలే. పొద్దున్న పోయి పని చూసుకొని సాయంత్రానికి వచ్చేయ వచ్చు.

అలానే తండ్రి నివసిస్తున్న టార్పాన్ స్ప్రింగ్స్, బీచ్ టౌన్ లు క్లియర్ వాటర్, సెయింట్ పీటర్స్ బర్గ్, సరసోట అన్నీ లక్షి ఉంటున్న వెస్లీ ఛాపెల్ కు ఒక గంట లోపు దూరంలోనే ఉన్నాయి. ఇవన్నీ టాంప బే సబర్బ్ లు.

లక్షి తను టాంప బే మారడంతో కొత్త కంపెనీ జెన్ జీరో ఇంక్ పెట్టింది. ఆయషా, లక్షి లకు కొత్త పనులు, ప్రాజెక్టులు వస్తూనే ఉన్నాయి. చేసిన ప్రతీ పని గొప్పగా చేయడం వల్ల కంపెనీ కి పేరు రావడంతో బాటు మరింత ఛాలెంజింగ్ పనులు వస్తున్నాయి. లక్షి బాయ్ ఫ్రెండ్ లారెన్స్ ఎఫ్.బి.ఐ కి పనిచేస్తున్నాడు.

జెన్ జీరో ఇంక్ పనిచేసే ప్రాజెక్ట్ లు సామాన్యులకు అంతుబట్టని రహస్య ప్రపంచంలోనే ... )

# పాల పుంత

## (ముగింపు)

*(జరిగిన కథ: అయషా అరసు తో ఎంగేజ్మెంట్ అయ్యిన శుభ వార్త లక్షి తో పంచుకుంటుంది. అలానే లక్షి , లారెన్స్ లను తన పెళ్లి ముందు సంబరాలకని ఒక క్రూయిజ్ కి పిలుస్తుంది. ఆయషా జెన్ జీరో ఇంక్ లో తన పనికి రాజీనామా ఇస్తూ, పి.ఎల్. గ్రూప్ ద్వారా జెన్ జీరో ఇంక్ ను కొనడానికి లక్షి కి ఆఫర్ ఇస్తుంది. 'లారెన్స్ ఎప్పుడు ప్రపోజ్ చేస్తాడు?', 'ఆయషా ఇచ్చిన ఆఫర్ తీసుకోవాలా లేదా?' అన్న ప్రశ్నలు లక్షి ని వేధించడం మొదలెట్టాయి. లారెన్స్ తో క్రూయిజ్ కు పోయిన లక్షి కి వినోద్ తారసపడతాడు. వినోద్ ఆ పడవ మీద పోకర్ ఆడుతున్న నితీష్ జోషి వజ్రాల వ్యాపారంలో చేసిన ఫ్రాడ్ గురించి లక్షి తో చెప్పుతాడు. సాయంత్రం, దారిలో ఒక ద్వీపం లో ఆగిన ఓడ నుండి దిగి వెళ్లిన లారెన్స్, డిన్నర్ కి వస్తానని వెళ్లి, అర్ధరాత్రి కి కానీ తిరిగి రాడు.)*

లక్షి లేచే సరికి లారెన్స్ రెడీ అయ్యి కనిపించాడు.

"ఏంటీ హడావిడి? నిన్న ఆయషా, అరసుల ఫంక్షన్ మిస్ అయ్యావు. రాత్రి కూడా ఆలస్యంగా వచ్చావు. ఇప్పుడేమో లేడికి లేచిందే పరుగు లాగా, ఎక్కడికో పోవడడానికి తయారవ్వుతున్నావు," లక్షి కి కోపంగానే ఉంది, కానీ లారెన్స్ అలా చేయడానికి ఏదో ఒక బలమైన కారణమే ఉంటుందన్న నమ్మకం తో గొంతు మామూలుగా చేసి మాట్లాడింది.

"కోపం వచ్చినట్లు ఉంది. నువ్వు మామూలుగా మాట్లాడినా, నీ ముఖంలో ఆ పల్చటి ఎరుపు, కనపడాలా, వద్దా అన్న ఆలోచనలకు బంధీయైన నీ బుగ్గ సొట్ట నిన్ను పట్టి ఇచ్చేస్తున్నాయి. నవ్వి ఆ బుగ్గ మీది సొట్టను విడుదల చేసేయి," లారెన్స్ లక్షి బుగ్గ సొట్ట మీద సుతారంగా ముద్దు పెట్టి,"నిన్న అనుకోకుండా ఆఫీసు పని బడింది. దానికోసం ఓడ దిగి ఈ ద్వీపాధికార్ల ను కలవాల్సి వచ్చింది," అంటూ లక్షి ముఖంలో ప్రసన్నతకు ఎదురు చూడ సాగాడు.

"నువ్వు వెకేషన్ లో ఉన్నావు కదా. ఈ పని ఎక్కడి నుంచి వచ్చింది?"

"మా బాస్ వెకేషన్ ఎక్కడికి వెళ్తున్నావు అని అడిగాడు. చెప్పాను.ఈ కరేబియన్ ద్వీపంలో స్టాప్ ఉందనగానే, పని అంటగట్టాడు. ఈ చిన్న ద్వీపం కూడా ఒక దేశమే. చాలా దేశాల లాగే, ఈ దేశంలో కూడా పెద్ద ఎత్తున డబ్బు పెట్టుబడి పెట్టి, ఈ దేశ పౌరసత్వం సంపాదించుకోవచ్చు. కొందరు క్రిమినల్స్ చట్టం నుండి తప్పించుకోవడానికి, ఈ దేశం పౌరులుగా మారుతున్నారని తెలిసింది. ఇదో ఆదాయం గా గుర్తించిన ఈ ద్వీప దేశం, ఇతర దేశాలతో ఎలాంటి

ఎక్స్ట్రడిషన్ ఒప్పందాలు చేసుకోలేదు, చేసుకోవాలన్న ఉద్దేశ్యం కూడా లేదు. కాబట్టి ఈ దేశంలో నేరస్థులు పౌరసత్వం తీసుకుంటే, వాళ్ళని పట్టుకొని వాళ్ళని చట్ట రీత్యా శిక్షించడం సాధ్యం కాదు."

"మరి ఈ దేశంతో, నీకు పని ఏమీ ఉంటుంది?"

"ఒకరిద్దరు నేరస్థులు, ఈ దేశ పౌరసత్వం కోసం ప్రయత్నిస్తున్నారని తెలిసింది. వారు ఈ దేశం చేరారా లేదో కనుక్కోవాల్సి వచ్చింది."

"దాని వల్ల లాభమేమి? ఎలా మీరు వాళ్ళను పట్టుకోలేరు కదా."

"ఒక సారి మేము కేసు మొదలెడితే, అంత సులభంగా నేరస్థుల ను వదిలేయము. ఇక్కడ మాకున్న కాంటాక్ట్స్ ద్వారా నేరస్థుల జాడ మీద ఒక ఒక కన్నేసి ఉంచుతాము. వాళ్ళు ఈ చిన్న దేశంలో ఎన్ని రోజులు ఉండగలరు? వాళ్ళ ప్రైవేట్ జెట్, యాట్ లలో ప్రపంచం తిరగడానికి ప్రయత్నిస్తారు. మన దేశంతో ఎక్స్ట్రడిషన్ ఒప్పందాలు ఉన్న చాలా దేశాలలో ఎక్కడో, ఒక చోట పట్టు బడిపోతారు. అప్పుడు మన దేశం కు వాళ్ళని రప్పించి, మన క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ ద్వారా, వాళ్ళకి తగిన శిక్ష పడేలా చూస్తాము. అయినా ఇంత పొద్దున్నే మాట్లాడాల్సిన గొప్ప విషయమేమీ కాదు. నీకు చెప్పాలనుకున్నది మనం ఇపుడు వెంటనే బయలు దేరి ద్వీపానికి వెళ్ళాలి. షాపింగ్, డైనింగ్ కని మీ ఫ్రెండ్ ఆయషా అన్నీ ఏర్పాట్లు చేసిందని తెలుసు. కానీ నీకు డైవింగ్ ఇష్టం అని, నిన్న ద్వీపంలోకి పోయినప్పుడు, అక్కడ డైవింగ్ కు ఏర్పాట్లు చేసాను."

"స్కుబా డైవింగ్? వెంటనే నన్ను కూడా రెడీ అవ్వనీ. ఓడ దిగి, ద్వీపంలోని రెస్టారెంట్ లోనే బ్రంచ్ చేసి, డైవింగ్ కు పోదాము, " లక్ష్మి బెడ్ మీద నుంచి ఉత్సాహంగా లేచింది.

లక్ష్మి , లారెన్స్ లు ద్వీపంలో కి దిగగానే, అప్పటికే ద్వీపంలో దిగిన తోటి ప్రయాణికులు కనిపించారు. అందరూ ద్వీపంలోని రెస్టారెంట్ లను, అక్కడి బీచ్ లను, వారికోసం ఏర్పాటు చేసిన యాక్టివిటీలను వెతుక్కొని ఆనందిస్తున్నారు. పి.ఎల్. గ్రూప్ ఆ రోజుకు ఆ ద్వీపం మొత్తం కొనేసినట్లె అతిథులకు అనిపించింది. అన్ని సదుపాయాలు అతిథులకు అందుతున్నాయి.

లక్షి ఆయష మిస్ కావద్దని రికమెండ్ చేసిన రెస్టారెంట్ కు వెళ్లారు. అక్కడ వారు బ్రంచ్ ముగించగానే, లారెన్స్ ను వెదుక్కుంటూ ఒకతను వచ్చాడు. అతని టీ షర్ట్ మీది లోగో ను చూసి లక్షి స్కూబా డైవింగ్ షాప్ నుంచి వచ్చాడు అని పోల్చుకోగలిగింది.

లారెన్స్, లక్షి ఆ స్కూబా షాపతను తెచ్చిన జీప్ లో బీచ్ దగ్గరున్న అతని షాప్ కి వెళ్లి, స్కూబా డైవింగ్ డ్రెస్ కు మార్చుకొని, వారికోసం మాత్రమే ఏర్పాటు చేసిన పడవ నెక్కారు.

“భలే ఏర్పాటు చేసావు, హనీ. పర్ఫెక్ట్ డే ఫర్ డైవింగ్,” అంది లక్షి .

లారెన్స్ నవ్వాడు.

సముద్రంలో కొంత దూరం పోయాక, పడవ ఆపేసి మరో గంట వరకు డైవింగ్ చేయొచ్చు నని చెప్పాడు పడవతను. అప్పటికే స్కూబా గేర్ లో ఉన్నారు కాబట్టి, లారెన్స్ లక్షి ఇద్దరు సముద్రంలో దుంకారు.

పెద్దగా లోతు లేదు. ట్రాపికల్ ద్వీపం కాబట్టి, నీళ్ళు వెచ్చగ ఉన్నాయి. డైవ్ చేసి సముద్రతలం చేరే సరికి, అదో రంగుల నవలోకం ఆవిష్కృతమైంది. తెలుపు, కాషాయ రంగులలో ఉన్న పగడాల రీఫ్ లు. వాటి చుట్టూ తిరుగుతున్న అనేక రంగు రంగుల చేపలు.

లక్షి , లారెన్స్ లతో బాటు ఆ పడవతనూ వారి తో పాటు డైవ్ చేసి, వారి దగ్గరే సంచరించ సాగాడు. లారెన్స్, లక్షి ఇద్దరూ సర్టిఫైడ్ డైవర్ లు కాబట్టి, వాడెందుకున్నాడని అనుకున్నది. కానీ అతని చేతిలో ఉన్న అండర్ వాటర్ కెమెరా చూసి, లారెన్స్ వారిద్దరి ఫోటోలు తీయడానికి ఆ ఏర్పాటు చేసి ఉంటాడని అర్థం అయ్యింది. అతడు వారి వెంబడి తిరగడం చూసి, వీడు ఏకంగా వీడియో నే తీసేస్తున్నట్లుంది అని లారెన్స్ వైపు తిరిగి తమ్స్ అప్ సంజ్ఞ చేసింది.

లారెన్స్ దానికి స్పందిస్తూ, అక్కడ కొట్టొచ్చినట్లు అందంగా పగడాల రంగులో కనిపిస్తున్న కోరల్ రీఫ్ పక్కన వేలు చూపాడు. లక్షి అటువైపు చూసింది. పెద్ద ఆలిచిప్ప కనిపించింది.

లక్షి ఆ ఆలిచిప్పను చేతికి తీసుకొని మరింత కాంతి కోసం ఒక ఇరవై అడుగుల పైకి పోయింది. లారెన్స్ లక్షి ని అనుసరించాడు. పైన ప్రజ్వలిస్తున్న సూర్యుని కిరణాలు సముద్ర నీటిలోకి ప్రయాణం చేసి చల్ల బడిపోయి రంగులు మారాయి. ఆదో కల లాగా ఉంది. లక్షి ఆలిచిప్పను విడదీయాలని చూసింది. అంత సులభంగా తెరుచుకోలేదు. చిప్ప కింద భాగంలో ఏదో బటన్ లాగా తగిలింది. అది తాకి, తాకగానే చిప్ప సీత చేతిలో అందంగా విచ్చుకుంది.

ఆ ఆలి చిప్పలో జీవమేమి లేదు. చాలా శుభ్రంగా ఉంది. బాగా మెరుస్తున్నది. మరో నిముషమైతే గానీ, ఆలిచిప్ప లోపలి వైపు మెరుస్తున్న ఉపరితలం పైన రాసిన ‘ విల్ యూ? “ అన్న మాటలు అర్థం కాలేదు, లక్షి కి.

ఎన్ని రోజులు, ఈ దినం కోసం, ఈ గడియ కోసం వేచి ఉంది లక్షి . నమ్మకం కలుగక లక్షి లారెన్స్ వైపు చూసింది. గాగుల్స్ వెనుక లారెన్స్ కళ్ళు మెరుస్తున్నాయి. లారెన్స్ లక్షి చుట్టూ చేపలాగ ఈదుకుంటూ, లక్షి ఎదురుగా వచ్చి ఆ నీళ్లలోనే మోకాళ్ళ మీద ఉన్నట్లు నిలబడి వజ్రం పొదిగిన ఒక ఉంగరం ఉన్న తన చేతిని లక్షి వైపు చాచాడు. మరో క్షణంలో అర్ధ అయ్యింది. లారెన్స్ అడుగున్న ప్రశ్న కూడా అర్థం అయ్యింది. దానికి జవాబు కూడా ఎన్ని రోజుల నుంచి అనుకున్నదే కాబట్టి, వెంటనే తన చేయి చాచింది లక్షి . లారెన్స్ నీళ్ళలోనే నిలబడి లక్షి వేలికి ఉంగరం తొడిగాడు. వెంటనే ఇద్దరు నీటి పైకి వచ్చి, డైవింగ్ మాస్క్ లు తీసి ఆనందంగా నవ్వి, గట్టిగా ముద్దుపెట్టుకున్నారు. “ఎస్, ఎస్ అండ్ ఎస్,” సంతోషంతో అంది లక్షి . వారిద్దరికే పరిమితమైన, ఆ అమూల్య సమయం మొత్తం ఆ పడవతను తన వీడియోలో బంధించేసాడు.

“ వాట్ ఎ సర్ప్రైజ్? నాకు కొంత కూడా హింట్ ఇవ్వలేదే,” లక్షి ప్రేమతో అంది లారెన్స్ తో.

“నువ్వు ఎక్కడ ఊహించేస్తావో అని భయ పడ్డాను. నిన్న ఈ ఏర్పాట్లు చేయడానికి సమయం పట్టింది. పడవతనికి ముందే చెప్పడం వల్ల అతను నువ్వు చూడనప్పుడు ఆ ఆలిచిప్ప అక్కడ కోరల్ రీఫ్ పక్కన పెట్టాడు. అలానే మన మొత్తం ఎంగేజ్మెంట్ వీడియో తీయమని చెప్పాను. ఆ పనీ చేశాడు.”

“అంటే నిన్న ఈ పని మీద ఉన్నావా? నీవు ద్వీపాధికార్లను కలవడం నిజం కాదా?”

“అది కూడా నిజమే. రెండు పనులు చేసాను. అందుకే ఆలస్యమైంది. ఇప్పుడు నాపై కోపం పూర్తిగా పోయిందా?”

“అసలు నమ్మ బుద్ధి కావటం లేదు. ముందుగా మా అమ్మ, నాన్నలకు చెప్పాలి. అలానే మీ పేరెంట్స్ కు కూడా,” లక్షి లారెన్స్ చేయి మెత్తగా నొక్కి మరో సారి అతని బుగ్గ మీద ముద్దు పెట్టింది..

పడవ మీద నుంచే, లక్షి అమ్మా, నాన్న లకు ఫోన్ చేసి చెప్పింది. వారి సంతోషానికి అవధులు లేవు. లక్షి కి, లారెన్స్ కు అభినందనలు తెలిపారు. సీత, లక్షి ని, “పెళ్లెప్పుడు?” అని అడిగింది.

“ఇప్పుడే కదమ్మా లారెన్స్ ప్రపోజ్ చేసింది. చెప్తాను, టైం ఇవ్వు.” లారెన్స్ వాళ్ళ తల్లి తండ్రులకు కూడా చెప్పారు.

"ఆయషా కు కూడా ఫోన్ చేసి చెప్తావా?" అడిగాడు లారెన్స్.

"తనకు, అరసుకు తీరిక లేకుండా వాళ్లకి ఇష్టమైన యాక్టివిటీ లు ప్లాన్ చేసి ఉంటారు. ఫోన్ చేయడం సరి కాదేమో. మెసేజ్ పంపిస్తాను. ఓడ మీద పోయిన తరువాత, తనకు తీరిక ఉన్నప్పుడు తప్పక పిలుస్తుంది. అప్పుడు వివరాలు చెప్తాలే," అంది లక్షి .

కానీ లక్షి మెసేజ్ పంపిన కొద్ది నిమిషాల లోనే ఆయషా నుండి ఫోన్.

"కంగ్రాట్స్ లక్షి . నేనెంత సంతోషంగా ఉన్నానో తెలుసా. లారెన్స్ కూడా కంగ్రాట్స్ చెప్పు. నీవు ఓడ పైకి వచ్చాక కలుస్తాను," అంది ఆయషా.

పడవ దిగి, తిరిగి ఓడ లంగరు వేసి నిలిచిన డాక్ దగ్గరికి వెళ్తుంటే, లక్షి కి నితీష్ జోషి ఎదిరొచ్చాడు. అతడి పక్కనే ఆ నల్లటి ఆజానుబాహుడు. ఓడ నుండి దిగి ద్వీపం వైపు పోతున్నారు. వాళ్ళ వెనుక కొంత మంది సూట్ లు, మరి కొందరు మిలిటరీ డ్రెస్ వేసుకుని నడుస్తున్నారు.

"ఆ ఇద్దరినీ పడవలో పోకర్ ఆడుతుండగా చూసాను. ఓడ ఇప్పుడు దిగి పోతున్నారేమిటి? ఇప్పుడు ఓడకు తిరిగి వెళ్ళాలి కదా. మరో గంటలో ఓడ ఈ ద్వీపం వదలి వెళ్ళిపోతుంది,"ఆశ్చర్యంగా లారెన్స్ తో అంటూ అతని ముఖం చూసింది.

లారెన్స్ ముఖంలో ఆశ్చర్యం, షాక్.

"ఇద్దరు ఎవరో తెలుసా?" అడిగాడు.

"ఒకతను తెలుసు. నితీష్ జోషి. ఈ మధ్య లోనే ఒక ఫ్రాడ్ లో ఇరుక్కున్నాడట."

"అవును. అతని కేసు మీదే నేను నిన్న ద్వీపంలోని అధికార్లను కలవాల్సి వచ్చింది. ఆ పక్కన అధికారంగా నడుస్తున్న వ్యక్తి ఈ ద్వీపం దేశానికి ప్రెసిడెంట్. ఆ జోషి ద్వీపం మీద అడుగు పెట్టక ముందే పట్టుకుందామను కున్నాము. ఇప్పుడు మా చేయి దాటి పోయాడు. పొరబాటు చేసి మరో దేశంలో దొరుకుతాడేమో చూడాలి. పోకర్ ఆడుతున్నట్లు చెప్పావు. జోషి ఆ గేమ్ లో బాగా నష్ట పోయి ఉండాలే?"

“అవును. ఆ ప్రెసిడెంట్ కే ఓడిపోయాడు. అయినా జోషి ఇండియాలోని బ్యాంక్ లను మోసం చేస్తే, నువ్వు చేస్తున్న ఎఫ్.బి.ఐ కు ఎలా సంబంధం. నీకు జోషి కేసు ఎలా తగిలింది?”

“నితీష్ జోషి ఇండియాలోనే కాదు, ఇక్కడా ఫ్రాడ్ చేశాడు. ఇక్కడ అతను న్యూ యార్క్, లాస్ ఏంజిల్స్ లో తెరిచిన వజ్రాల షాప్ లు దివాల తీశాయి. అతని మీద ఇక్కడ కూడా నేరస్థుడుగా కేసు లు ఉన్నాయి. పైగా, ఇండియా ఇంటర్ పోల్ ద్వారా పంపించిన రెడ్ అలెర్ట్ నోటీసు కూడా అతని పేరు మీద ఉంది. కానీ జోషి మారు పేర్లతో, వేషం కూడా మార్చేసి, పెద్దగా పట్టించుకోని చిన్న, చిన్న దేశాల ద్వారా ప్రపంచ పర్యటన చేస్తూ, న్యాయం చేతులకు చిక్కకుండా తిరుగు తున్నాడని మాకు తెలిసింది.”

“జోషి ఈ ద్వీపానికి రావచ్చని మీరెలా అనుకున్నారు?”

“ఈ ద్వీపం లాంటి అతి చిన్న దేశాలు డబ్బులు తీసుకొని ఈ దేశ పౌరసత్వం ఇట్టే ఇచ్చేస్తాయి. దానికి తోడు ఈ దేశాలు ప్రపంచం లోని మరే దేశాలతో ఎక్స్ట్రెడిషన్ లాంటి ఒప్పందాలు ఏర్పర్చుకోవు. దాని వల్ల జోషి లాంటి నేరస్థులు ఈ దేశం పౌరసత్వం తీసుకున్నారంటే ఆశ్చర్య పోవాల్సిన పని లేదు. నిన్న అధికార్లను అడిగితే జోషి దేశంలో లేరన్నారు. రేపడిగితే, ఉన్నాడని చెప్తారు. కానీ అతనిని అప్పగించరు.”

“ఇప్పుడు అర్థం అవ్వుతుంది, ఎందుకు జోషి అలా పోకర్ గేమ్ లో ఈ దేశం ప్రెసిడెంట్ కు ఓడి పోయాడని.”

“పోకర్ గేమ్ ఒక నెప మే . వాళ్ళు ఉపయోగించిన పోకర్ చిప్స్ వెనుక ఆఫ్షోర్ లో ఉన్న ఆస్తులు, బిట్ కాయిన్ లో లాంటి గుప్త ధనం ఉంటుంది. ఆ పోకర్ ఆట జోషి లాంటి వాళ్ళు లంచం ఇవ్వడానికి ఒక మార్గం. ఈ ద్వీపం ప్రభుత్వ ఖజానా కు డబ్బు కట్టడం తో బాటు ప్రెసిడెంట్ కు కూడా లంచమిచ్చి తను న్యాయం కోరలకు దొరక్కుండా జాగ్రత్త పడ్డాడు. కానీ మేము వదలం. ఎక్కడో, ఎప్పుడో ఒక సారి తప్పక పట్టుకుంటాం.”

“అదెలా సాధ్యం.”

“జోషి లాంటి వాళ్ళు ప్రయాణం చేయకుండా ఉండలేరు. వారికి ప్రపంచంలో నలు మూలల ఆస్తులు ఉన్నాయి. ఎప్పుడో ఒక సారి పొరబాటు చేస్తారు. అతని పేరు ఫ్యుజిటివ్ గా ఉంది కాబట్టి మన దేశంతో ఒప్పందం ఉన్న అనేక దేశాలలో ఎక్కడో ఒక చోట ప్రయాణం చేస్తూ పట్టు బడతాడు. ఇటీవల టెలిగ్రాం మెసేజ్ ఆప్ ద్వారా బిలియనీర్ అయ్యిన రష్యా అతనిని, ఫ్రాన్స్ లో అరెస్టు చేశారని వినే ఉంటావు.”

లక్ష్మి , లారెన్స్ లు ఒడలో తమ స్వీట్ కు వెళ్లి రాత్రికి డిన్నర్ కు రెడీ అవ్వుతూ మిగిలిన స్నేహితులకు, ఆప్తులకు ఫోన్ చేసి చెప్పారు. లక్ష్మి  తన ఇన్స్టాగ్రాం లో ఉంగరంతో పాటు ఫోటో, లారెన్స్ సముద్రంలో ప్రపోజ్ చేస్తున్న వీడియో క్లిప్ పోస్ట్ చేయడంతో మరి కొన్ని కాల్స్, చాలా అభినందనల మెసేజ్ లు వచ్చాయి.

లారెన్స్ తో కలిసి, ప్రోగ్రాం ప్రకారం ఫార్మల్ డ్రెస్ వేసుకొని డైనింగ్ కి వెళ్ళితే వినోద్ తారస పడ్డాడు. లక్ష్మి  వినోద్ కు 'నా ఫియన్సీ లారెన్స్,' అని పరిచయం చేస్తుంటే కొత్తగా అనిపించింది. బుగ్గలు ఎర్రబడ్డాయి.

"పొద్దున్న సింగిల్ అని పరిచయంలో చెప్పావు. ఇంతలోనే ఫియాన్సి అంటున్నావు. ఏమి జరుగుతున్నది," నవ్వుతూ అన్నాడు వినోద్, వారితో బాటే అక్కడ ఖాలీగా ఉన్న టేబిల్ దగ్గర కూర్చుంటూ.

"బాయ్ ఫ్రెండ్ ఉన్నాడన్నాను గా? అతడిప్పుడు ఇలా రూపాంతరం చెందాడు," తనూ నవ్వుతూ అంది లక్ష్మి .

"కంగ్రాట్స్. వెరీ స్మార్ట్ అండ్ బ్యూటిఫుల్ గర్ల్. టెక్ కేర్," వినోద్ లారెన్స్ భుజం తట్టి చెప్పాడు.

వీరు కూర్చోవడానికే వేచి ఉన్నట్లు, యూనిఫాం లో ఉన్న వైటర్స్ వీళ్ళకు వెల్కమ్ డ్రింక్ ఇచ్చి, త్రాగడానికి ఇంకేమి కావాలని అడిగి ఆర్డర్ తీసుకున్నారు. అటు తరువాత, అథితులకనే ప్లాన్ చేసిన విధంగా, ఒక ప్లేట్ తరువాత మరొకటి సర్వ్ చేయడం మొదలెట్టారు.

"ఇక పెళ్లెప్పుడు? ఎక్కడ చేద్దాం అనుకుంటున్నారు," వినోద్ ఆనందంగా అడిగాడు.

"ఇప్పుడే కదా ఎంగేజ్మెంట్ అయ్యింది. ఆ మాటలు ఇంకా మాట్లాడుకోలేదు," అన్నాడు లారెన్స్.

"ఇంకా చాలా విషయాలలో మేమిద్దరం ఒక నిర్ణయానికి రావాలి. నా పనికి సంబంధించి కూడా," అంది లక్ష్మి

"అదేంటి. నువ్వు నీ కంపెనీకి అధిపతి కదా. నీ పనిలో మార్పేమి ఉంటుంది. "

"కంపనీ అమ్మమని మంచి ఆఫర్ వచ్చింది. అమ్మేసి మరో కంపెనీ పెట్టడమో, మరో పని చేయడమో ఒక మార్గం. లేకపోతే ఇదే కంపనీ ని మరింత అభివృద్ధి చేసి పబ్లిక్ ఆఫర్ ఇవ్వడానికి ప్రయత్నించ వచ్చు "

"నువ్వు ఏది చేసినా, నీకు పెద్ద మొత్తం రావడం నిజం. ఇప్పుడు ఈ నిర్ణయం మీ ఇద్దరి జీవితాలతో ను ముడిపడి వుంది. కాబట్టి కలిసి తీసుకోవాలి. అన్నట్టు, మీ కంపెనీ కొనడానికి ఎవరిచ్చారు ఆఫర్. మరీ రహస్యం కాకపోతేనే చెప్పండి."

"రహస్యమే. కానీ మీ తో పంచుకొని మీ అభిప్రాయం కూడా వినాలని ఉంది. పి.ఎల్ గ్రూప్ వాళ్ళిచ్చారు. ఆయషా నే అడిగింది."

వినోద్ నవ్వాడు.

"నవ్వడానికేముంది?" లారెన్స్ ఆశ్చర్యంగా అడిగాడు.

"ఇది వరకు లక్ష్మి తో మాట్లాడుతున్నప్పుడు చెప్పాను. మన ప్రపంచం నడుపుతున్నది, ఈ ఓడ లో చూస్తున్న పారిశ్రామిక వేత్తలు, వాణిజ్య దిగ్గజాలే. లక్ష్మి లాంటి వారు నెలకొల్పిన కంపెనీలు వీళ్లలో ఎవరో కొనడం సహజ పరిణామమే. అది వాళ్ళ అధికారం పరి రక్షించుకోవడాని అవసరం."

"మీరన్నది రష్యా లాంటి దేశాలకు వర్తిస్తుంది. మీరు చెప్పిన పారిశ్రామిక వేత్తలు, వాణిజ్య దిగ్గజాలు ఒలిగార్క్ లను కుంటే, అలాంటి వారు రష్యా లాంటి దేశాలలోనే తటస్థ పడతారు. అమెరికా, ఐరోపా దేశాలలో ఉన్న ప్రజాస్వామ్య రాజ్యాలలో కనపడరు."

" ఈ ఓడ పైకి పిలిచిన వారిలో ప్రొఫెషనల్ ఎగ్జిక్యూటివ్ లు చాల తక్కువే. కానీ ఈ క్రూయిజ్ కి వచ్చిన జక్కన్న, కస్తూరి లాంటి వారి సంగతేమంటావు?"

"అంటే కొత్తగా, గత ఇరవై ఏళ్ళలోపే, టెక్ కంపెనీలు నెలకొల్పి, వాటివల్ల ప్రపంచంలోనే గొప్ప ధనవంతులైన, వీళ్ళు కూడా ఒలిగార్గ్ లని మీ ఉద్దేశ్యమా?" అడిగింది లక్ష్మి .

"అవును. ప్రపంచం తెర వెనుక నుండి నడుపుతుంది వీరే. రష్యా లాంటి దేశాలలో అయితే ప్రభత్వాధికార్లకి, ఈ ఒలిగార్గ్ లకు ఉన్న సంబంధాలలో ఏమీ దాపరికాలు లేవు. కాదంటే ప్రజాస్వామ్య దేశాలలో వీళ్ళు లాబీ సంస్థల ద్వారా రాజకీయ పార్టీలకు, వాటి అధినేతలకు భారీగానే డబ్బు ముట్ట చెప్పుతారు. అలా చేయడానికి వెనుక నున్న ఆంతర్యం భవిషత్తు లో ప్రభుత్వ నిర్ణయాలు తమకు అనుగుణంగా ఉండాలని."

"కొందరు, తెర వెనుక ఉండాలన్న ప్రయత్నం కూడా చేయటం లేదు. కస్తూరి ఏకంగా ఎలెక్షన్ ప్రచారాలలో పాల్గొంటున్నాడు. అంటే మీరు చెప్పాలనుకున్నది నాలాంటి వారు, జెన్ జీరో ఇంక్ లాంటి కంపెనీలు ఈ సమాజంలో ఏ మాత్రం మార్పులు తేలేమంటారా?"

"ఒక విధంగా అదే అంటున్నాను. కానీ చేస్తున్న పని మాత్రం ఆపొద్దంటున్నాను. ఒకప్పుడు ప్రజా పాలన థియోక్రేసీ అంటూ మతాధికారులు చేసారు, అరిస్టోక్రేసీ అంటూ రాజులు, రాణులు చేసారు. ఈ రాజ్యాలలో కొందరు మరీ బలవంతులై, ఒలిగార్గి అంటూ, రాజు తో పాటు లో పాలించారు. ఇక ఇప్పుడొస్తున్న మార్పు టెక్నోక్రేసీ. సోషల్ మీడియా మధ్యమాల ద్వారా ప్రజాభిప్రాయాలు ఎలా కావాలంటే అలా మార్పు చేసుకోవచ్చని ఇటీవల ఎలక్షన్స్ లు ఋజువు పరిచాయి. అలానే ఈ సోషల్ మీడియా కంపెనీలను స్థాపించి, నడిపిస్తున్న వారికి, రాజకీయ నేతలకి ఉన్న అనుబంధం మరింత గట్టి పడిందనడంలో సందేహం లేదు. ఇలాంటి టెక్నాలజీ కంపెనీలు స్థాపించిన వారు మన కళ్ళ ముందే పది, ఇరవై ఏళ్లలో ప్రపంచంలోనే గొప్ప ధనవంతులు అవ్వడం, ఇలా మార్పు చెందడం ఆశ్చర్య మనిపిస్తుంది నాకు."

"మీరన్నది నిజమే ననిపిస్తున్నది. కానీ అలా నమ్మడం వల్ల నా లాగా, లా ఎన్ఫోర్స్మెంట్ లో పని చేస్తున్న వారికి, ప్రైవేటు సెక్టర్ లో ఉంటూ అలాంటి నేర పరిశోధన కే పాటు పడుతున్న లక్షి కి మోటివేషన్ తగ్గిపోదా?" అడిగాడు లారెన్స్.

"అక్కడి కే వస్తున్న. లక్షి భవిష్యత్తు లో ఏమి చేయాలన్న ప్రశ్నకి ఉపోద్ఘాతం లా చెప్పల్సి వచ్చింది. నేరాలు పూర్తిగా అరికట్టలేమని, నేర పరిశోధన విభాగాలను ఆపము కదా. అలానే, మీరు చేస్తున్న పనులు చేస్తూనే ఉండాలి. లక్షి అవకాశం ఉన్నప్పుడు డబ్బు చేసుకోవడం ముఖ్యం. కాబట్టి జెన్ జీరో ఇంక్ అమ్మేసిన తరువాత, మీదగ్గర అవసరానికి మించిన డబ్బు వుంటుంది కాబట్టి, మీకున్న సదుద్దేశాలతో ఒక వ్యాపార సంస్థ బదులు, ఒక రీసెర్చ్ సంస్థ ఆరంభించండి."

"ఈ కొత్త సంస్థ పనికి, ఇప్పుడు మేము చేస్తున్న పనికి తేడా లేమిటి?" అడిగింది లక్షి .

"మొదటిది, డబ్బు. జెన్ జీరో ఇంక్ నేర పరిశోధన చేస్తున్నా, అవి బయటి క్లయింట్ ల కోసం డబ్బు తీసుకొని చేస్తున్న పని. ఇక మీ కొత్త సంస్థ, మీ ఉన్నతాయశాలతో నెల కొల్పిన సంస్థ. బయట నుండి డబ్బు సంపాదించాలన్న అవసరం లేదు. మదర్ జోన్స్, ప్రో పబ్లిక లాంటి సంస్థ."

"ప్రో పబ్లికా అంటే పూర్తిగా అర్ధం అయ్యిపోయింది. ఆ సంస్థ రిసెర్చ్ చేసి సుప్రీం కోర్టు జస్టిస్ ల నైతిక విలువల మీద విడుదల చేసిన రిపోర్ట్ సూపర్బ్. అలాంటి సంస్థ నెలకొల్పడం మంచి పనే. లారెన్స్ నువ్వేమి అనుకుంటున్నావు. మే బి నువ్వు కూడా నీ పని రిజైన్ చేసి నాతో బాటు ఈ సంస్థ ను నడుపవచ్చు."

“అదో మంచి ప్లానే. ఆలోచించాలి,” అన్నాడు లారెన్స్

“అవును, నేనూ ఆలోచించాలి. వినోద్ గారు, మీతో టచ్ లో ఉంటాను. మీకు చాల అనుభవం ఉంది. మీ వంటి వారి సహాయం కూడా అవసరం,” అంది లక్షి .

“కొంపతీసి నన్ను నీ కొత్త సంస్థలో చేరమంటావా?” నవ్వుతూ అన్నాడు వినోద్.

“మీ లాంటి వారు బోర్డ్ లో ఉండి సలహాలు ఇస్తుంటే అంతకంటే ఏమి కావాలి. మీరు ఒక పెద్ద అస్సెట్. ఒక వేళ కొత్త సంస్థ నెలకొల్పితే, తప్పక మీ దగ్గరకు వస్తాను. మీరు మా ఆఫర్ ఒప్పు కొని తీరాల్సిందే,” అంది లక్షి .

అలా మాటల తో డిన్నర్ ముగిసిపోయింది. లక్షి , లారెన్స్ వినోద్ దగ్గర వీడ్కోలు తీసుకొని డెక్ పైకి వెళ్లారు. అది క్రితం రాత్రి లక్షి టైటానిక్ సీన్ ఊహించుకున్న ప్రదేశం.

“నిన్న నువ్వు రాలేదు. ఇక్కడే నేను నీతో బాటు వున్నట్టు, ఆ టైటానిక్ సీన్ గుర్తుకు వచ్చింది. నిన్ను చాల మిస్ అయ్యాను,” అంది లక్షి .

“దానికేముంది. ఈ రాత్రి, ఇప్పుడు చేయొచ్చుగా అంటూ లక్షి వెనుక నిలబడి తన రెండు చేతులతో, లక్షి చేతులు చాచాడు.

“ఇదీ మరీ మెలో డ్రమాటిక్ గా, హ్యాక్ నీడ్ గా లేదు,” అంది లక్షి లారెన్స్ ఛాతీ పై వాలిపోతూ.

లారెన్స్ మాట్లాడకుండా ఆకాశం వైపు చూపెట్టాడు. చీకటిలో ఆకాశంలోని నక్షత్రాలు కాంతివంతంగా కనిపిస్తున్నాయి. ఎదురుగా వారి పై నుంచే పోతున్న పాల పుంత గెలాక్సీ కనిపించింది. వారి భవిష్యత్తుకు మెరిసిపోతున్న బాట లాగా ఉంది. ఉన్నట్టుండి ఆ పాల పుంతకు అడ్డంగా, కొన్ని మెరుస్తున్న నక్షత్రాలు మెల్లిగా ఒక గ్రిడ్ లాగా, కదలడం మొదలెట్టాయి.

“కస్తూరి ఎఫెక్ట్. అన్నిట్లో తల దూరుస్తాడు. తన కంపెనీ కోసం అంతరిక్ష లోకి పంపించిన కృత్రిమ గ్రహాలు చూడు. ఎలా మెరుస్తూ, మనం చూస్తున్న దృశ్యానికి అడ్డుపడుతున్నాయో. వాటి కాంతే, అలా నక్షత్రాల లాగా కదులుతున్నాయి. ఏవి నక్షత్రాలు? ఏవి కృతిమ గ్రహాలు? అన్న సందేహాలు పీడించే దినాలకు ఎంతో దూరంలో లేమని పిస్తుంది,” అసహనంగా గొణిగాడు లారెన్స్.

"ఏది వాస్తవం? ఇది కృతిమం? అది మన భవిష్యత్తు గురించి అంతరిక్షం లో నుంచి వస్తున్న సందేశమేమో!" లక్షి లారెన్స్ వైపు పూర్తిగా తిరిగి ముద్దు పెట్టింది. మాట్లాడడానికి మరేమీ మిగలలేదు.

( సీజన్ 1 పూర్తి)

Post your comments